క్లుప్తంగా

స్వాతంత్య్ర సమరయోధుల విగ్రహావిష్కరణ


జాతీయ నేతల విగ్రహాలను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ ధనలక్ష్మీ

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొఠారీ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ దుక్క ధనలక్ష్మీ గురువారం భరతమాత, మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రను విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం


చికిత్స పొందుతున్న కలియా

ఇచ్ఛాపురం రూరల్: మండలం తులసిగాం గ్రామానికి చెందిన బోనెల కలియా కొంత కాలంగా నోటి క్యాన్సర్‌తో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తులసిగాం యువసేన ఫౌండేషన్ ప్రతినిధులు స్పందించి గురువారం రూ.36,500 ఆర్థిక సాయం అందజేశారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు


నగదు బహుమతులతో విద్యార్థినులు

కాశీబుగ్గ: పలాస మండలం టెక్కలిపట్నం పంచాయతీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి అత్యధికంగా మార్కులు సాధించిన పొందర రూప, పాలిన మేఘన, తొంప పుష్పలతకు గురువారం నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉంగ ప్రవీణ, టెక్కలిపట్నం సర్పంచ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన


వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

టెక్కలి: సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో టెక్కలి రోటరీ నగర్ -2 సత్యసాయి శాంతి సుధా మందిరంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. టెక్కలితో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో బాధితులు రాగా 35 మందిని కంటి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు ఎస్.రామచంద్రరావు, నరసింహమూర్తి, బి.అన్నపూర్ణమ్మ, ఎస్.జగదీష్, లలిత, చంటి, కె.రమణ, మౌళి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు


భవితకు బహుమతి అందజేస్తున్న విద్యాశాఖాధికారులు

నందిగాం: సీనియర్ ఐఏఎస్ అధికారి షంషేర్ సింగ్ రావత్ పేరిట మండలపరిధిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు గురువారం నందిగాం ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారులు జి.నర్సింహులు, చిన్నారావు బహుమతులు అందజేశారు. బడగాం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన కె.భవితకు రూ.5వేలు, కాపుతెంబూరు ఉన్నత పాఠశాల విద్యార్థి ఓ.ప్రసాద్‌కు రూ.3వేలు, జయపురం ఆశ్రమ పాఠశాల విద్యార్థి బి.కార్తీక్‌కు రూ.2వేలు చొప్పున నగదు, బహుమతులు అందజేశారు. దిమ్మిడిజోలకు చెందిన లోకనాథం సౌజన్యంతో ఈ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం రాము, కుమారస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ సనపల శ్యామసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

పలాసపురంలో ఇంటింటా సర్వే

సోంపేట: మండలంలోని పలాసపురంలో ఇంటింటా సర్వే చేపట్టాలని ఎంపీడీఓ బి.వెంకటరమణ వైద్యసిబ్బందికి సూచించారు. గ్రామంలో జ్వరాలు వ్యాప్తి చెందడంతో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి మందులు అందజేసి ఆరోగ్య సూత్రాలు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ వెంకటేశ్వరులు, సిబ్బంది పాల్గొన్నారు.


పలాస: తహశీల్దారు కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శిరీష


నందిగాం: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేస్తున్న పేరాడ తిలక్


కోటబొమ్మాళి: 50 అడుగుల జెండాతో ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు


వజ్రపుకొత్తూరు: సూర్యమణిపురం ప్రాథమిక పాఠశాలలో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు

మువ్వన్నెల రెపరెపలు


కాశీబుగ్గ: పలాసలో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా స్వాతంత్య్ర వేడుకలు గురువారం అంబరాన్నంటాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 78వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. స్వాతంత్య్ర సమరయోధులు, వీరులు, దేశభక్తుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్


కవిటి: తహసీల్దార్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే బి.అశోక్


నందిగాం: మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి


టెక్కలి: మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ అట్ల సరోజనమ్మ


కోటబొమ్మాళి: జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ రోణంకి ఉమ, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు


సోంపేట: కోర్టుల సముదాయంలో పతాక ఆవిష్కరణలో పాల్గొన్న న్యాయమూర్తి పి.భాస్కరరావు


టెక్కలి: పంచాయతీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న సర్పంచ్ గొండేల సుజాత


వజ్రపుకొత్తూరు రూరల్: చినవంక సచివాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ దువ్వాడ విజయలక్ష్మీ, హేమబాబు చౌదరి


ఇచ్ఛాపురం: పురపాలక సంఘం కార్యాలయం వద్ద గౌరవవందనం చేస్తున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు


సోంపేట: పలాసపురం సచివాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జెడ్పీటీసీ తడక యశోద, నాయకులు


నందిగాం: నందిగాంలో మాజీ సైనికులను సత్కరిస్తున్న సర్పంచ్ రమణమ్మ


కంచిలి: మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు


ఇచ్ఛాపురం: జ్ఞానభారతి పాఠశాలలో చిన్నారులతో జూనియర్ సివిల్ జడ్జి పరేష్‌కుమార్


కాశీబుగ్గ: బేతాళపురం ప్రభుత్వ పాఠశాలలో చిన్నారుల వేషధారణ


కవిటి:కవిటి మండలపరిషత్‌లో జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు,ఎంపీపీ కడియాల పద్మ


వజ్రపుకొత్తూరు: పోలీస్ స్టేషన్ వద్ద జెండా ఎగురవేస్తున్న సీఐ ఈశ్వరరావు


టెక్కలి: సబ్ కలెక్టర్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న ఆర్‌డీఓ సుదర్శన దొర


కంచిలి:బూరగాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో దేశభక్తుల వేషధారణలో చిన్నారులు


టెక్కలి: తన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గురునాథ్ యాదవ్


టెక్కలి: కోర్టు సముదాయంలో జెండా వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు


కవిటి ప్రభుత్వ పాఠశాల చిన్నారుల పిరమిడ్ విన్యాసాలు


ఇచ్ఛాపురం రూరల్: ఆకట్టుకుంటున్న కొళిగాం హైస్కూల్ విద్యార్థుల విన్యాసాలు


ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం పీహెచ్‌సీ వద్ద జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ పుష్ప, జెడ్పీటీసీ నారాయణమ్మ


భరతమాత వేషధారణలో చిన్నారి


సంతబొమ్మాళి: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న జెడ్పీటీసీ వసంతరెడ్డి


కాశీబుగ్గ:మందసలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య


పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న చైర్మన్ బల్ల గిరిబాబు

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

వజ్రపుకొత్తూరు: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని వజ్రపుకొత్తూరు తహసీల్దార్ పి.బాల హెచ్చరించారు. గురువారం పాత టెక్కలి ఎస్సీ కాలనీకి ఆనుకుని ఉన్న సర్వే నెం.210/5బిలో వంశధార కాలువ ఆక్రమణలకు గురైందని, పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆ శాఖ అధికారులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో ఆమె గురువారం ఉప తహసీల్దార్ వి.గిరిరాజ్, మండల సర్వేయర్ కె.తిరుపతిరావుతో వచ్చి కాలువ పరిసరాలను పరిశీలించారు. 210/5బీలో ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారికి వంశధార కాలువకు మధ్యన ఉన్న గోర్జీ భూమి తమదేనంటూ, దానిని అప్పగించాలని అదే గ్రామానికి చెందిన యగ్ళ్ల సతీస్,యగళ్ల నారాయణ మూర్తి సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేయడంతో రెవిన్యూ అధికారులు వచ్చి రికార్డులను పరిశీలించారు. వంశధార కాలువ గట్టు చాలా మంది ఆక్రమించి ఉన్నందున వాటిని తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పూర్తిస్థాయి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌ఐ డి.పవిత్ర, వీఆర్‌ఓ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.


భూములను పరిశీలిస్తున్న అధికారులు

నరసింహమూర్తి సేవలు చిరస్మరణీయం

సంతబొమ్మాళి: ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన దివంగత మణిపాత్రుని నరసింహమూర్తి మాస్టారు సేవలు ఆదర్శప్రాయమని బోరుభద్ర జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ అన్నారు. పాఠశాల ఆవరణలో స్కూల్ వ్యవస్థాపకుడు, విశ్రాంతి ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దివంగత మనిపాత్రుని నరసింహమూర్తి విగ్రహావిష్కరణ గురువారం నిర్వహించారు. మాస్టారు గుర్తుగా ఇకపై ఏటా ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నట్లు ఆయన మనవడు, జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి, జేఎస్టీయూ విజయనగరం సిండికేట్ మెంబర్ డాక్టర్ రాజేష్ ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుసకల లక్ష్మికాంతం, ఎంపీటీసీ చింతాడ జయలక్ష్మి, చిన్నారావు, చింతాడ దిలీప్‌కుమార్, వజ్జ ప్రభాకర్, అప్పిని వెంకటేష్, ముద్దపు రమణమూర్తి, వల్లభ వసంతరావు, ఆరంగి రామారావు తదితరులు పాల్గొన్నారు.


విగ్రహావిష్కరణలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

ఘనంగా సత్యనారాయణ వ్రతాలు

టెక్కలి: శ్రావణమాసం సందర్భంగా టెక్కలి కండ్ర వీధి సమీపంలోని సత్యసాయి మందిరంలో గురువారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో వ్రతాలను ఆచరించారు. అంతకు ముందు గోపూజ నిర్వహించారు.


వ్రతాలు చేస్తున్న దంపతులు

పాఠశాలకు సామగ్రి వితరణ


హెచ్ఎంకు బీరువా, ప్రింటర్‌ను అందిస్తున్న ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు: పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సైనూరు సర్పంచ్ అట్టాడ గోవిందరావు పిలుపునిచ్చారు. గురువారం మన ఊరు సేవా సమితి(పొల్లాడ) స్పందించి స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.30వేలు విలువైన బీరువా, కంప్యూటర్ ప్రింటర్‌ను సర్పంచ్ ఎ.గోవిందరావు సమక్షంలో దాతలు కొన్న లక్ష్మణరావు, కె.చిన్నారావు, ఎ.గోవిందనరావు, పి.శ్రీనివాసరావు, ఎ.సుభాష్, ఎం.కిషోర్ తదితరులు పాఠశాల హెచ్ఎం సీహెచ్.అప్పారావుకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్లకు సన్మానం

పలాస: మండలంలోని బొడ్డపాడు పంచాయతీ గ్రామ వలంటీర్లకు గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ మద్దిల పాపారావు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వలంటీర్లను సన్మానిస్తున్న దృశ్యం

ఎస్సీ వర్గీకరణపై నిరసన

ఇచ్ఛాపురం: ఎస్సీ వర్గీకరణ ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని ఇచ్ఛాపురం నియోజవర్గ ఎస్సీఐక్యవేదిక పోరాట సమితి ప్రతినిధులు కోరారు. ఈ మేరకు బస్టాండ్ కూడలిలో నిరసన తెలియజేస్తూ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు సల్లా దేవరాజు, సభ్యులు డొప్ప వెంకటరావు, పందిరి లోకేశ్వరరావు, బాగా గిరిధర్, నగిరి మోహనరావు, నూతలపాటి బాబూరావు, బాగా వేణు, డి.వాసు, రవి, బడియా నాగేశ్వరరావు, ధర్మారావు, బసవల శ్రీను, తలగాన మోహన్‌రావు తదితరుల పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న సమితి సభ్యులు

ఎంపీడీఓలుగా బాధ్యతల స్వీకరణ

కాశీబుగ్గ : మందస మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వాయిలాపల్లి తిరుమలరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల నేపథ్యంలో విజయనగరం బదిలీపై వెళ్లి తిరిగి అదే స్థానానికి విచ్చేశారు.

పలాస ఎంపీడీఓగా రమేష్‌నాయుడు

పలాస: పలాస మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీఓ)గా ఎన్. రమేష్‌నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసి ఎన్నికల ముందు పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలానికి బదిలీపై వెళ్లారు. తిరిగి పలాస వచ్చి విధుల్లో చేరారు.

కోటబొమ్మాళి ఎంపీడీఓగా ఫణీంద్రకుమార్

కోటబొమ్మాళి: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కుప్పిలి ఫణీంద్రకుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడే ఎంపీడీఓగా పనిచేసి ఎన్నికల బదిలీల్లో భాగంగా సాలూరు ఎంపీడీఓగా బదిలీపై వెళ్లారు. తిరిగి ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.